మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి...

ప్రజా సంఘాల పోరాట వేధిక డిమాండ్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 03 ప్రభాతవార్త: నిరుపేదలందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఇండ్ల స్థలాల పంపిణీ జీఓను పునరద్దరించాలని ప్రజా సంఘాల పోరాట వేధిక నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యలపై ప్రజా సంఘాల పోరాట వేధిక ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఎక్కువ మంది చిన్న చిన్న ఇండ్లలో ఉంటున్నారని, పెళ్లి అయిన కుటుంబాలు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి ఉందన్నారు. నియోజకవర్గ కేంద్రాల్లో కొన్ని గ్రామాల్లో డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించి పంపిణీ చేయడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్ల పేరుతో ఇండ్ల స్థలాల పంపిణీ జీవోను రద్దు చేసిందని, దానిని వెంటనే పునరద్దరించాలని విజ్ఞప్తి చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రభుత్వం కొన్ని గ్రామాల్లో ఇండ్ల పట్టాలు ఇచ్చి మళ్లి తీసుకుందని వారు వాపోయారు. జిల్లాలో వందల ఎకరాల భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, ఆ భూములలో పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల పోరాట వేధిక నాయకులు బి.ఆంజనేయులు, ఆర్.శ్రీనివాస్, పర్వతాలు, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, గీత, ఈశ్వర్, బాలస్వామి, కాశన్న, శివవర్మ, బాలీశ్వర్, అశోక్, నవీన్, భాస్కర్, చంద్రమౌళి, శివకుమార్, జగన్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

ర్యాలీగా వెళ్తున్న ప్రజా సంఘాల నాయకులు

భక్తులతో కిక్కిరిసిన షర్డిసాయి ఆలయాలు..

- ఘనంగా గురుపౌర్ణమి పర్వదిన వేడుకలు - దేవరకద్ర,లక్ష్మీపల్లిలలో పూజలు

దేవరకద్ర,జులై 03 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలో సోమవారం గురుపౌర్ణమి పర్వ దిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన ంలో ఈ పర్వదిన వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. విశేష దినోత్సవం సందర్భంగా స్వామి వారికి పంచామృతాలతో అభిషేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విగ్రహాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి ఈ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

షిరిడిసాయిబాబాకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

లక్ష్మీపల్లిలో.. మండలంలోని లక్ష్మీపల్లిలోని శ్రీ కనకదుర్గాదేవి దేవస్థానంలో కొలువుదీరిన షిరిడి సాయి ఆలయంలో కూడ గురుపౌర్ణమి పర్వదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలను దేవస్థానం నిర్వహకులు మొసలి ప్రతాప్ రెడ్డి,పుష్పలతల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విగ్రహాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి పలు పూజలు నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్మీపల్లిలో హోమం చేస్తున్న భక్తులు

ఫిర్యాదులు ఎప్పటికప్పుడే పరిష్కరించాలి

సమస్యల పరిష్కారంపై స్పష్టంగా తెలియజేయాలి:కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 03 ప్రభాతవార్త : ప్రజావాణి ఫిర్యాదుల పరిస్కారంపై జిల్లా, మండలస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా ధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా సంబంధిత తహసిల్దార్‌లు, ఎంపిడిఓలతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఫిర్యాదుదారు సమస్యను వారికి తెలియజేస్తూ సదరు ఫిర్యాదు పరిష్కారాన్ని ఫిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని, ఫిర్యాదుల పరిష్కారంలో అన్నిస్థాయిలలో జాప్యం చేయవద్దని చెప్పారు. రెండవ విడత గొర్రెల పంపిణీకి వచ్చిన దరఖాస్తులను తహసిల్దార్లు, ఎంపిడిఓలు ధృవీకరించాలని, దరఖాస్తులను కులము, గ్రామంలో నివసిస్తున్నది లేనిది, ఇతర నిబంధనలు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఈ సోమవారం భూములకు సంబంధించిన ఫిర్యాదులు, వ్యక్తిగత ఫిర్యాదులు, పెన్షన్ మంజూరు, ఉద్యోగం, పారిశుద్ధ్యం, హాస్టళ్లలో సీట్ల కేటాయింపు తదితర అంశాలకు సంబంధించి ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 2021,22 సంవత్సరానికి సంబంధించి చీప్ ప్లానింగ్ ఆఫీసర్ రూపొందించిన హ్యాండ్ బుక్‌ను విడుదల చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారా మారావు, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ,ఆర్డీఓ అనిల్‌కుమార్, జడ్పీ సీఈఓ జ్యోతి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్, డిఆర్‌డిఓ యాదయ్య, సిపిఓ దశరథం, జిల్లా అధికారులు, ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ జి.రవినాయక్

వేచి ఉన్న ఫిర్యాదుదారులు

కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే

-నేరుగా మృతిచెందిన కార్యకర్త ఇంటికి వెళ్ళి రూ.7లక్షల చెక్కు అందజేత

దేవరకద్ర,జులై 03 ప్రభాతవార్త: ఓ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి సోమవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అండగా నిలిచారు. నేరుగా మృతిచెందిన కార్యకర్త ఇంటికి వెళ్ళి చెక్కును అందజేశారు. దేవరకద్ర మండలం హాజిలాపూర్‌లో సోమవారం ఈ సంఘటన జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. హాజిలాపూర్‌లో ఇటీవల బీఆర్ఎస్ కార్యకర్త లక్ష్మయ్య రోడ్డుప్రమాదంలో మృతిచెందారు. అయితే ఎమ్మెల్యే ఆల ప్రత్యేక చొరవతో మృతుడికి రైతుభీమా కింద రూ.5లక్షలు, బీఆర్ఎస్ సభ్యత్వం ఇన్సూరెన్స్ కింద రూ.2లక్షలను ప్రభుత్వం నుండి మంజూరు చేయించారు. దీంతో మొత్తం రూ.7లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మృతుడి స్వగ్రామమైన హాజిలాపూర్‌కు వెళ్ళి మృతుడి భార్య కుటుంబసభ్యురాలు సర్సమ్మకు అందజేశారు. దీంతో ఎమ్మెల్యే ఆలకు గ్రామస్థులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపార్టీ కార్యకర్తకు బీఆర్ఎస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. వారిని పార్టీ అన్ని విధాలుగా ఆదుకోవడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, దేవరకద్ర పీఎసిఎస్ చైర్మెన్ డోకూర్ నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు బుచ్చిరెడ్డి, యుగేందర్‌రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

పోడు పట్టాల పంపిణీ త్వరగా పూర్తి చేయాలి..!

- పట్టాలు పొందిన రైతులకు రైతుబంధు అందేలా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

వనపర్తి,జులై3,ప్రభాతవార్త: పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం త్వరగా పూర్తి చేసి పట్టాలు పొం దిన రైతులకు రైతు బంధు అందే విధంగా పోర్టల్‌లో అప్ లోడ్ చేయాలని రాష్ట్ర ప్రధాన కార్య దర్శి శాంతికుమారి సూచించారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పోడు పట్టాలు, గృహలక్ష్మి,రైతులకు ఎరువులు, విత్తనాల పంపిణీ, పామాయిల్ పంట సాగు, హౌజ్ సైట్ పట్టాల పంపిణీ, సీఎంఆర్‌ఎస్ సేకరణ, తెలంగాణకు హరి తహారం, కులవృత్తుల వారికి లక్ష రూపాయల సహకారం, రెండవ విడత గొర్రెల పంపిణీపై సమీక్ష నిర్వహించారు. పోడు పట్టాలు లబ్ధిదారులకు త్వరగా పంపిణీ చేయాలని అదే విధంగా పట్టాలు పొందిన వారి బ్యాంకు ఖాతాలు, ఆధార్ కార్డుతో రైతుబంధు పోర్టల్‌లో నమోదు చేసి ఖాతాలో రైతు బంధు జమ అయ్యే విధంగా చూడాలని సూచించారు. గృహలక్ష్మి పథకంపై మాట్లాడుతూ... ప్రతి నియోజకవర్గం నుండి 3 మంది లబ్ధిదారులను గుర్తించాలని స్టాల్ స్థలం ఉండి ఇళ్లు కట్టుకోవాలి అనుకునే వారికి రూ.3లక్షల ఆర్థిక సహాయం మూడు విడతల్లో విడుదల చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల నుండి దరఖాస్తులు సేకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి స్క్రూటీన్నీ చేసి అర్హులైన వారి వివరాలు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలకు అవసరమైన మేరకు యూరియా డీఏపీ పంపించడం జరుగుతుందన్నారు. జిల్లాలో రైతులకు ఎక్కడ ఎరువులు కొరత ఉండడానికి వీలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 2.30 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయుటకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, అందుకు అనుగుణంగా జిల్లాలకు ఇచ్చిన లక్ష్యం మేరకు త్వరగా పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని, ఖరీఫ్ సీజన్ లో లక్ష్యం మేరకు పామాయిల్ సాగు పూర్తి కావాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ... వనపర్తి జిల్లాలో 11వేల పైచిలుకు మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, 2230 మెట్రిక్ టన్నుల డీఏపీ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సరిపడా విత్తనాలు, ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని , ఎలాంటి లోటు లేదని తెలిపారు. అర్హులైన నిరుపేద లబ్ధిదారులను గుర్తించి హౌజ్ సైట్ పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఎఫ్ఓ నవీన్‌కుమార్, డీఆర్డీవో నర్సింహులు, వ్యవసాయ అధికారి సుధాకర్, జిల్లా ఉద్యానవన అధికారి సురేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన జిల్లా కలెక్టర్

ఉంద్యాల ఫేస్ 1 నుంచి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు..

చిన్నచింతకుంట,జులై 03 ప్రభాతవార్త : ఉంద్యాల ఫేస్ 1 నుంచి తాగునీటి అవసరాల నిమిత్తం కోయిల్‌సాగర్‌కు నీటిని విడుదల చేసినట్లు మక్తల్, దేవరకద్ర ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితో కలిసి నీటి విడుదలకు సంబంధించిన స్విచ్‌ను ఆన్‌చేసి కోయిల్‌సాగర్‌కు నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సూచన మేరకు తాగునీటి అవసరాల నిమిత్తం కోయిల్‌సాగర్‌కు నీటిని విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. కాలువల ద్వారా వచ్చే నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. ఎక్కడైనా కాలువలు గండ్ల ఏర్పడితే రైతులు స్వచ్ఛందంగా మరమ్మతులు చేసుకుని నీటిని వృధా చేయకుండా చూసుకోవాలని ఆయన కోరారు. వేలాది కోట్లతో ప్రాజెక్టులు నిర్మించి సాగు,తాగునీరు అందిస్తున్నామని దీన్ని దృష్టిలో ఉంచుకున రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన సూచించారు. పూర్తిస్థాయిలో వర్షాలు రాకపోవడంతో జూరాలకు వరద నీరు రాలేదని దీన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

పూజలు చేస్తున్న ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రాంమోహన్‌రెడ్డి

ఏ రైతుకు నష్టం జరగనివ్వం...

పంప్ హౌస్ నుండి జమ్మికుంట చెరువు నింపేందుకు గ్రావిటి కెనాల్ వల్ల ఏ రైతుకు నష్టం జరగనివ్వమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం గ్రావిటీ కెనాల్ వల్ల భూములు కోల్పోతున్న రైతులతో ఎమ్మెల్యే మాట్లాడారు. కాల్వవెళ్లే పొలాలను ఎమ్మెల్యే పరిశీలించారు. అక్కడక్కడ రైతులతో మాట్లాడారు. ఉంద్యాల గ్రామంలోని జమ్మికుంట, నల్లకుంట, ఎర్రగుంట చెరువులకు నీటిని నింపేందుకు పంప్ హౌస్ నుంచి 1600 మీటర్ల కాలువ పనులకు రైతులు సహకరించాలని ఆయన కోరారు. త్వరలోనే కాల్వ పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, విండో ఛైర్మన్ ఉమామహేశ్వర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కరుణాకర్‌రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ చక్రధర్, ఈఈ ప్రతాప్‌సింగ్, తహసిల్దార్ సువర్ణరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, డిపిఓ గోపాలచారి, ఏఈ హరిందర్‌రెడ్డి, సిసి కుంట టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోటరాము,విండో వైస్ ఛైర్మన్ రామలింగారెడ్డి, నాయకులు వజీర్‌బాబు, చంద్రాయుడు, హనుమంతు, మహెందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు

నేర రహిత సమాజానికి కృషి చేద్దాం..!

- నిందితులకు శిక్ష పడేలా చేయాలి: ఎస్పీ నరసింహ

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 3, ప్రభాతవార్త : నేర రహిత సమాజానికి కృషి చేయాలని ఎస్పీ నరసింహ అధికారులు, సిబ్బందికి సూచించారు. మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ పోలీస్ ప్రధాన కార్యాలయంలో కోర్టు లైసెన్సు ఆఫీసర్లు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లతో సోమవారం ఎస్పీ సమీక్ష నిర్వహించారు. నిందితులకు శిక్ష పడేలా చేయాలని అందుకు ప్రతి ఒక్క సిబ్బంది శ్ర మించాలన్నారు. న్యాయ శాఖ సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు పాటిస్తూ శిక్షల శాతం పెంచాలన్నారు. అలాగే కోర్టు వారెంట్లు, సమన్లు, ఎంసీఎస్ వర్టిక ల్స్ గురించి పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న కోర్ట్ కానిస్టేబుళ్లు తమ విధుల్లో భాగంగా ఎప్పటికప్పుడు ఎన్‌బీడబ్ల్యూ క్రమం తప్పకుండా అమలు పరిచి నేర స్తులకు శిక్ష పడేలా చూడాలన్నారు. ఇందుకు ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుంచి కేసు పూర్తయ్యే వరకు నిందితులు నేరాలను నిరూపించేందుకు కృషి చేయాలన్నారు. కేసుల్లో ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టులో డిపాజిట్ చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరమణారెడ్డి, మధు, ఇన్‌స్పెక్టర్ కిషన్‌నాయక్, బషీర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ

హాజరైన అధికారులు

12 మంది ఎస్సైల బదిలీ..

- జోగులాంబ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ వెల్లడి

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 3, ప్రభాతవార్త : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 12 మంది ఎస్సైలు సోమవారం బదిలీ అయ్యారు. ఈమేరకు జోగులాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే జూన్ 20న 13మంది ఎస్సైలను బదిలీ చేయగా తాజాగా సోమవారం మరో 12 మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి,జులై 03 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్ వివిధ వార్డులకు సంబంధించిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్దిదారుల్లో వినీత్ తండ్రి సర్వేశ్వర్‌రెడ్డి లక్ష 20 వేలు, నర్సింహులు తండ్రి రాముడుకు రూ.56వేలు, ఉదయ్‌చంద్ర తండ్రి రమేష్‌కు రూ.30వేలు, రజిత భర్త ఆంజనేయులుకు రూ 27 వేలు, నర్సింహులు తండ్రి రాముడుకు 21 వేలు, నాని తండ్రి దాసుకు రూ. 16 వేలు, పద్మమ్మ భర్త మాస్టర్ సందీప్‌కు రూ. 11500 లు, పురుషోత్తం తండ్రి సూర్యనారాయణకు రూ. 10 వేల చెక్కులను అందజేశారు. ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఆసుపత్రిలో ఖర్చు పెట్టి వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధికి పంపితే సీఎం సహాయ నిధి కింద నమోదు చేసుకున్న వారికి లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేయడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి,కృష్ణ, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఆలయ కమిటి ఛైర్మన్ సతీష్, ఆలయ కమిటి డైరెక్టర్ కమ్మరి రాము, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు, రిజ్వాన్, సీతారాములు, గంట రమేష్, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

హరితహారంలో కేటాయించిన టార్గెట్‌ను పూర్తి చేయాలి:కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి,జులై 03 ప్రభాతవార్త : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారులతో ఫిర్యాదులు స్వీకరించక ముందు జిల్లా అధికారులతో ప్రజావాణి హాల్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి హరితహారంలో ప్రతి అధికారికి కేటాయించిన టార్గెట్‌ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాటిన మొక్కలు ప్రతిది రెండు ఫీట్ల ఎత్తుకు తగ్గకుండా మొక్కకు మొక్కకు మధ్య ఫీట్ దూరం ఉండేలా చూడాలన్నారు. సర్వేలకు ఆర్జి పెట్టుకున్న వాటినివెంటనే సర్వ్ చేసి ఆర్జిదారులకు రిపోర్టులను ఆందించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని శాతవాహన కాలనీలో గల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని పరిశీలించి పార్కుకై నివేదికను అందించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఉట్కూర్ మండలంలో కృష జికలతో ఇబ్బందులకు గురవుతున్న రైతులకు కృష్ణ జింకల సమస్య పరిష్కారానికి తగిన చర్యల కొరకు ఇప్పటికే అటవిశాఖకు నివేదిక పంపడం జరిగిందని తెలిపారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వానికి కూడా నివేదిక పంపించి రైతులకు నష్టం కలగకుండా చూస్తామన్నారు. అలాగే రైతులు తమ తమ వ్యవసాయ క్షేత్రాలకు స్వచ్ఛందంగా ఫెన్సింగ్‌లను, శబ్దాలతో తరిమివేసే వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు అనంతరం ఫిర్యాదుదారులచే ఫిర్యాదులు స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లాఅధికారులు వీణవని, గిరిధర్, విజయ్‌కుమార్, జ్యోతి, మురళి, యాదగిరి, మున్సిపల్ కమిషనర్ సునిత పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన అధికారులు

పీయూ అధ్యాపకురాలు నాగసుధకు డాక్టరేట్..

- సన్మానించిన వీసీ,రిజిస్ట్రార్, అధ్యాపక బృందం

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 3, ప్రభాతవార్త : గత 12 ఏండ్లుగా పాలమూరు విశ్వవిద్యాలయం ఎంబీఏ విభాగంలో అధ్యాపకురాలిగా పని చేస్తున్నకే నాగసుధకు డాక్టరేట్ పట్టాను పొందినట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల నిర్వహణ అధికారి తెలిపారు. ఖ ఏ స్టడీ ఆన్ రిస్క్ అండ్ రిటర్న్స్ అనాలసిస్ ఆఫ్ సెలక్ట్ ముచ్యువల్ ఫండ్స్' అనే అంశంపై ఆచార్య పార్థసారధి పర్యవేక్షణలో గత ఆరు సంవత్సరాలుగా సుదీర్ఘ పరిశోధన అనంతరం డాక్టరేట్ పొందారు. ఈసందర్భంగా పాలమూరు యూనివర్సిటీలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాగసుధను పీయూ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్ట్రార్ మంగతాయారుతోపాటు ప్రొఫెసర్లు సన్మానించారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ మధుసూదన్‌రెడ్డి, డా.ఎన్ కిషోర్, పీయూ అధ్యాపక జేఏసీ చైర్మన్ వంగరి భూమయ్య, కన్వీనర్ రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అర్జున్‌కుమార్, జనరల్ సెక్రెటరీ సుదర్శన్‌రెడ్డి, అడ్వైసర్ పర్వతాలు, విజయభాస్కర్, జావేద్ మహ్మద్‌ఖాన్ , విజయ్ పాల్గొన్నారు.

నాగసుధకు డాక్టరేట్ అందజేస్తున్న పీయూ వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్

ప్రతి కళాశాలలో ఓటు హక్కుపై యువతకు అవగాహన కల్పించాలి..!

- ప్రతి అధికారి ఎన్నికల విధులకు సిద్ధంగా ఉండాలి..

వనపర్తి,జులై3,ప్రభాతవార్త: రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సం.లు పూర్తి అవుతున్న ప్రతి యువత తన పేరును ఓటరు జాబితాలో నమోదు చేయించుకునే విధంగా విస్తృత అవగాహన, ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో అందరూ జిల్లా అధికారులకు ఎన్నికల సన్నద్ధతపై పలు సూచనలు చేశారు. జిల్లాలో 18 సం.లు నిండి ఓటరు జాబితాలో పేరు నమోదు లేకుండా ఏ ఒక్కరూ లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి తహసీల్దార్, డీటీలు , ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీలు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అదే విధంగా స్వీప్ యాక్టివిటీలు విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి కళాశాల వద్ద ఓటు నమోదు అవగాహన సదస్సులు నిర్వహించి ఫారం 6 ద్వారా దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎవరైనా ఓటరు ఇక్కడి నుండి వేరే నియోజకవర్గానికి మారిన లేదా చనిపోయిన వారి పేర్లు ఓటరు జాబితాలో క్షుణ్ణంగా పరిశీలించి తొలగించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రతి అధికారి తన విధులను నియమ నిబంధనలు అనుసరించి మాత్రమే నిర్వర్తించాల్సి ఉంటుందని అనుమానాలు ఉంటే ఒకటికి రెండుసార్లు నివృతినత చేసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యంగా ప్రతి పోలింగ్ స్టేషన్‌కు ర్యాంప్‌లు ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సీపీవో వెంకటరమణ, పీడీ డీఆర్‌డీవో నర్సింహులు, జడ్పీ సీఈవో శ్రావణ్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు

గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా విగ్రహానికి క్షీరాభిషేకం

గద్వాల ప్రతినిధి, జులై 03 ప్రభాతవార్త : గద్వాల జిల్లా కేంద్రంలోని గాంధిచౌక్ సమీపంలో ఉన్న సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, క్షీరాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించి బాబా ఆశీస్సులు తీసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలందరు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో తులతూగాలని మనస్సూర్తిగా భగవంతుడిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ చైర్మన్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నారాయణపేట ప్రతినిధి,జులై 03 ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కందూరు రాంరెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో ప్రోగ్రాం చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు సహకారంతో మంగళవారం ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు 50సంవత్సరాల వయసు పైబడిన వారికి ఉచిత కంటి పరీక్షలు, ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయబడతాయని తెలిపారు. కంటికి సంబంధించిన ఏవైనా సమస్యలుంటే లయన్స్ సేవా భవనంలో పరీక్షలు చేయించుకోవాలని అధ్యక్షుడు సూగూరు జైపాల్‌రెడ్డి తెలిపారు. వివరాలకు 9440297998, 9346858699,8074091336,9398010382లను సంప్రదించాలని కోరారు. ఉచిత కంటి పరీక్షలు చేసుకోవడానికి వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, ఫోన్ నంబర్లు తీసుకుని రావాలని సూచించారు.

సాయిబాబా ఆలయానికి అరకిలో వెండి వితరణ

నారాయణపేట ప్రతినిధి,జులై 03 ప్రభాతవార్త : గురుపూర్ణిమ సందర్భంగా పట్టణంలోని షిర్డీ సాయిబాబా ఆలయానికి పట్టం శేఖరయ్య దంపతులు అరకిలో వెండి వితరణ చేశారు. సోమవారం గురుపూర్ణిమ సందర్భంగా స్వామి వారికి రూ.36 వేల విలువ చేసే అరకిలో వెండి హారతి పళ్లెంను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,ఆలయ కమిటి సభ్యులు పట్టం శేఖరయ్య దంపతులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో పట్టం పుష్పవతి, పట్టం వెంకటేష్, పట్టం లావణ్య, పట్టం రతన్‌కుమార్, పట్టం ప్రదీప్‌కుమార్, పట్టం ప్రదీప్, పట్టం సత్యరవి, పట్టం శ్రీనివాస్, పట్టం వసంతమ్మ పాల్గొన్నారు.

నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

నారాయణపేట ప్రతినిధి,జులై 03 ప్రభాతవార్త : మరికల్ మండల వైస్ ఎంపిపి రవికుమార్ యాదవ్ సోదరుడు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజవర్ధన్‌రెడ్డి వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పోలేమోని రమేష్ తండ్రి పోలేమోని బచ్చన్న, ఎరుకలి ముత్తమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య, పట్టణ అధ్యక్షులు సురిటి చంద్రశేఖర్, ఎంపిటిసి సీమ గోపాల్ పాల్గొన్నారు.

ధర్నాకు బయలుదేరిన పివైడబ్ల్యుపిఓడబ్ల్యు జిల్లా నాయకులు

నారాయణపేట ప్రతినిధి,జులై 03 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం హైదరాబాద్‌లోని సివిల్ సప్లై కార్యాలయం నుండి పివైఎల్ పిఓడబ్ల్యు సంఘాల రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సివిల్ సప్లై కార్యాలయం ముందు జరిగే ధర్నాకు పివైఎల్ పిఓడబ్ల్యు సంఘాల నాయకులు బయలుదేరి వెళ్లారు. పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కాశినాథ్,పిఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ రేషన్ షాపుల్లో 12 రకాల నిత్యావర సరుకులు ఉచితంగా ఇవ్వాలనే డిమాండ్‌తో ఈ ధర్నా కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమానికి వెళ్లిన వారిలో పివైఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి సౌజన్య, పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి సలీం, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి,పిఓడబ్ల్యు జిల్లా కమిటి నాయకురాలు సునిత (కోటకొండ ఎంపిటిసి) బి. మంజుల, లక్ష్మి, పివైఎల్ జిల్లా నాయకులు ఇస్మాయిల్, రవి, కాశి, కృష్ణ, అంబటి అంజి వెళ్లిన వారిలో ఉన్నారు.

విద్యాబుద్ధులు నేర్పిన గురువును సన్మానం

వనపర్తి టౌన్,జూలై3,ప్రభాతవార్త: గురుపూర్ణిమ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం విద్యాబుద్ధులు , క్రమ శిక్షణ నేర్పిన గురువుతో పాటు పలువురు గురువులను టీడీపీ అధ్యక్షులు నందిమల్ల అశోక్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నందిమల్ల అశోక్ మాట్లాడుతూ... తన చిన్న నాటి నుండి విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ నేర్పి నన్ను ఉన్నత స్థానంలో నిలిపిన నా గురువు బండారు పద్మను సన్మానించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పద్మ టీచర్‌తో పాటు ఉపాధ్యాయులు భద్రసేనయ్య, సుదర్శన్ రెడ్డి లను సన్మానించారు. అదే విధంగా తన ఆధ్యాత్మిక గురువు అయ్యప్ప మాలవేసి దీక్షానిచ్చిన ముత్తు గురుస్వామిని సన్మానించి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల శారద, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఏర్పుల రవి యాదవ్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ ఏర్పుల లక్ష్మయ్య, తెలుగుదేశం కార్యదర్శి డి.బాలరాజు పాల్గొన్నారు.

జోగులాంబను దర్శించుకున్న పార్లమెంట్ పర్సనల్ సెక్రెటరీ

అలంపూర్,జులై 03 ప్రభాతవార్త : శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను పార్లమెంట్ పర్సనల్ సెక్రెటరీ ఎస్‌హెచ్ మురళీధర్ సోమవారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికిఆలయ ఈఓ పురందర్‌కుమార్ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో వీరితో పాటు అలంపూర్ ఎస్సై మహెందర్ ఉన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

చిన్నంబావి,జూలై3,ప్రభాతవార్త: మండల కేంద్రంలో పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో రవి నారాయణకు వినతిపత్రం అందజేసి పంచాయతీ కార్మికులు వాల్మీకి చౌరస్తాలో సమ్మెకు సంబంధించి వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ...రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలలో 50వేల కార్మికులకు పైగా పని చేస్తున్నారని , పారిశుద్ధ కార్మికులు, ఎలక్ట్రిషయన్లు, డ్రైవర్లు , కారోబార్లు, తదితర కేటగిరీలలో విధులు నిర్వహిస్తున్నారు. పనులు చేస్తున్నప్పటికీ పంచాయతీ సిబ్బందికి పర్మినెంట్ పనికి గుర్తింపు, పని భద్రత, కనీస వేతనాలు ప్రమాద భీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, పీఆర్‌సిలో నిర్ణయించిన మినిమం బేసిక్ 19వేల రూపాయలు వేతనంగా ఇవ్వాలని, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని, వారాంతపు సెలవులు పండుగ సెలవులు అమలు చేయాలని, ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని,వయసు మీరిందని సాకుతో కార్మికులను మార్చితే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, కార్మికులపై వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షురాలు గోవిందమ్మ, పద్మ, రామకృష్ణ, అక్తర్, భాష, రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి..

- గ్రామభారతి పాలమూరు శాఖ అధ్యక్షుడు అమవాది రాజానర్సింహ్మ
- అప్పంపల్లిలో విజయవంతమైన రైతు అవగాహనసదస్సు

అప్పంపల్లిలో మొక్క నాటుతున్న రైతులు,గ్రామభారతి సభ్యులు

రైతులకు నారసంచులను అందజేస్తున్న గ్రామభారతి సభ్యులు

దేవరకద్ర,జులై 03 ప్రభాతవార్త: పకృతి సేధ్యాన్ని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైన ఉందని గ్రామభారతి పాలమూరు శాఖ అధ్యక్షుడు అమవాది రాజానర్సింహ్మ అన్నారు.కౌకుంట్ల మండలం అప్పంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం పకృతి సేధ్యంపై ఒకరోజు రైతు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు గ్రామభారతి ప్రచారవిభాగం కార్యదర్శి గుముడాల చక్రవర్తిగౌడ్ సమన్వయకర్తగా వ్యవహరించారు.గ్రామ భారతి అధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు గ్రామ భారతి పాలమూరు శాఖ అధ్యక్షుడు అమవాది రాజానర్సింహ్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.పకృతి వ్యవసాయం చేసే రైతులకు తామ అండగా నిలుస్తామన్నారు.పకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగదారుల చెంతకు చేర్చేందుకు త్వరలోనే జిల్లా కేంద్రంలో ఓ విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు.ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుతూ కొంతమంది రైతులు ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.అలాంటి వారికి గ్రామభారతి సంస్థ తమ వంతు సహకారం అందిస్తూ రైతు సదస్సులను ఏర్పాటు చేస్తుందన్నారు.

విషతుల్యమైన నేలతల్లిని కాపాడుకొందాం:

గ్రామ జిల్లా కోశాధికారి వల్లభదాసు అంజనేయులుగౌడ్

గ్రామ జిల్లా కోశాధికారి వల్లభదాసు అంజనేయులుగౌడు ప్రసంగిస్తూ రసాయనిక ఎరువులతో విషతుల్యమైన నేలతల్లిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు.ఒకే సారి మార్పు సాధ్యం కాదని, ముందుగా రైతులకు అవగాహన కల్పించడం కోసమే గ్రామభారతి కృషి చేస్తుందన్నారు.మహిళా రైతు ఉమాదేవి ప్రసంగిస్తూ ఎకృతి సేద్యంలో కొన్ని ఇబ్బందులు ఉంటాయని వాటిని అధిగమించి ప్రణాళిక ప్రకారం మార్కెటింగ్ చేసుకోగల్గితే లాభాలను ఆర్జించవచ్చన్నారు.బహుళజాతి కంపెనీల కుట్రలతో భారతీయ వ్యవసాయ రంగం తీరని సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని సదస్సులో వక్తలు అభిప్రాయం వ్యక్తపరిచారు.రసాయనిక ఎరువులు విచ్చిలవిడిగా వాడటం వల్ల భుమి విషతుల్యంగా మారుతుందన్నారు.తినే ఆహారంలో రసాయనిక ఆనవాళ్లు కనిపిస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తపరిచారు. అంతేగాకుండా ఎన్నో వింతరోగాలు కూడ వస్తున్నాయన్నారు.ఈ సదస్సులో రాఘవేందర్‌రెడ్డి పకృతి సేధ్యంలోని తమ అనుభవాలను,మెలకువలను,సాంప్రదాయ ఎరువుల వాడకాన్ని రైతులకు వివరించి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా గ్రామభారతి అధ్వర్యంలో స్థానిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ప్లాస్టిక్ వాడ కాన్ని తగ్గించాలన్న ఉద్దేశ్యంతో సమావేశానికి వచ్చిన రైతులకు నార సంచులను అందజేశారు.అలాగే సేంద్రీయ ఆహార ఉత్పత్తులతో చేసిన భోజనాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణతో పాటు రైతులు రఘువర్ధన్ రెడ్డి,అచ్చుతారెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మన్యం గౌడ్,రాంగోపాల్‌గౌడ్,దామోదర్‌రెడ్డి,అరుణ్‌కుమార్,రవీందర్‌రెడ్డి,ఉమ్మడి జిల్లా నుండి రైతులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

ప్రశ్నించే గొంతులకపై దాడులను ఖండించిన రాష్ట్ర స్వేచ్ఛ జేఏసీ

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వనపర్తి టౌన్,జూలై3,ప్రభాతవార్త: ప్రశ్నించే గొంతుకలపై మతోన్మాద దాడులను రాష్ట్ర స్వేచ్ఛ జేఏసీ కమిటీ ఖండించారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయు కార్యాలయంలో సోమవారం వివిధ ప్రజా సంఘాలు, జర్నలిస్టు యూనియన్లు, అభ్యుదయ సంస్థల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఈ మధ్యకాలంలో జరిగిన స్వతంత్ర మహిళా జర్నలిస్టు తులసి చందు, రావన్ చంద్రశేఖర్ ఆజాద్ మిషన్ భీమ్ ఆర్మీ చీఫ్ లపై జరిగిన మతోన్మాద దాడులను ఖండిస్తు ప్రజాస్వామ్యంలో నిజాలను నిర్భయంగా మాట్లాడే గొంతులకపై బెదిరింపులు రోల్స్ చేయడం సరికాదన్నారు. డాక్టర్ మురళీధర్ , సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జనజ్వాల మాట్లాడుతూ... ఉత్తరప్రదేశ్ సహారాన్ పూర్ జిల్లాలో భీమ్ ఆర్మీ చీఫ్ ఆజాద్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు రావణ్ చంద్రశేఖర్ ఆజాద్‌పై జరిపిన మతోన్మాద దుండగుల దాడిని ఖండిస్తు కాల్పులకు పాల్పడ్డ వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాలను కోరారు. రాష్ట్ర స్వేచ్ఛ జేఏసీ కో కన్వీనర్ ఆదామ్ రాజు మాట్లాడుతూ... కుల అసమానతలను తొలగించేందుకు భారత రాజ్యాంగం కలినపంచిన హక్కులను గౌరవిస్తు ప్రతి ఒక్కరు వాటిని పాటించాలని కోరారు. తెలంగాణ జర్నలిస్టు ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ...జర్నలిస్టు తులసిచందుపై దాడులను ఖండిస్తు ప్రజాస్వామ్యంలో అన్యాయాలపై ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య, టీడీఎఫ్ జిల్లా సెక్రటరీ చిన్న రాములు, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు గణేష్, కెఎన్‌పీఎస్ కన్వీనర్ గోవింద్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, ఎస్టీ జిల్లా అధ్యక్షులు బాల్య నాయక్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, జన విజ్ఞాన వేదిక జిల్లా సెక్రటరీ సాయిలీల, స్వేచ్ఛ జేఏసీ జిల్లా సభ్యులు ప్రశాంత్, బహుజన మహాసభ జిల్లా నాయకులు కేశవులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకున్న విశ్వ బ్రాహ్మణులందరికీ ఆర్థికసాయమందించాలి

- జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం కమిటీ

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న విశ్వ బ్రాహ్మణులు

వనపర్తి టౌన్,జూలై3,ప్రభాతవార్త: లక్ష రూపాయల ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్న విశ్వబ్రాహ్మణులందరికీ లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాలని జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు గోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు విశ్వ బ్రాహ్మణులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయ సహకారాలు ఇవ్వనందున ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన చేతి వృత్తుల వారిలో విశ్వబ్రాహ్మణులు , కమ్మరి, వడ్ల, కంచరి, శిల్పి, కంసాలి వృత్తులు చేసుకుని జీవించే వారికి గ్రామాలలో పనులు లేక కార్పోరేట్ సంస్థలను ఎదిరించి పెట్టుబడులు పెట్టుకునే పరిస్థితి లేనందున ప్రభుత్వం ఇప్పటికైనా విశ్వ బ్రాహ్మణ జాతిని గుర్తించి అప్లయ్ చేసుకున్న ప్రతి ఒక్క విశ్వ బ్రాహ్మణునికి లక్ష రూపాయల ఆర్థిక సాయం ఇవ్వాలని గతంలో ఇచ్చిన హామీలే కాకుండా ఇప్పుడు లక్ష రూపాయల ఆర్థిక సాయం ఇచ్చి ఆదుకోవాలని , అదే విధంగా నిరుపేదలైన విశ్వ బ్రాహ్మణులకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని, ప్లాట్ ఉన్న వారికి ఇంటి నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు పరమేశ్వరచారి, టౌన్ అధ్యక్షులు వెంకటాచారి, రాష్ట్ర నాయకులు సత్యనారాయణ చారి, నాగరాజాచారి, మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అనేక సంక్షమ పథకాలు..

మోడీ పాలనను ప్రపంచ దేశాలే మెచ్చుకున్నాయి జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి

బిజెపి పథకాలపై ప్రచారం నిర్వహిస్తున్న వీరబ్రహ్మచారి

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 03 ప్రభాతవార్త : 9 ఏళ్ల మోడీ పాలన లక్షలాది మంది నిరుపేదలకు మేలు చేసిందని, ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి వారికి బాసటగా నిలిచిందని బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి అన్నారు. భారతీయ జనత పార్టీ ఇంటింటి బిజెపి మోడీ 9 ఏళ్ల పాలన సంక్షేమ పథకాలు అనే అంశంపై నిర్వహిస్తున్న జనసంపర్క్ అభియాన్ కార్యక్రమం సోమవారం శివశక్తినగర్, బాలాజీనగర్‌లో నిర్వహించారు. జోనల్ ఇంఛార్జి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మచారి పాల్గొని కేంద్ర పథకాల గురించి వివరించారు. కోవిడ్ వ్యాక్సిన్ ఉచితంగా అందించి దేశ ప్రజలను రక్షించడంతో పాటు ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ ఉచితంగా పంపించిన ఘనత మోడీది అన్నారు. మరుగుదొడ్లు, ఇండ్ల నిర్మాణం, స్వచ్ఛభారత్, అమృత్ సిటి లాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, రాష్ట్ర అభివృద్ధికి సైతం తోడ్పాటును అందించారన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో మోడీ తీసుకొచ్చిన పథకాలను గ్రామీణ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్నంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నారాయణయాదవ్, జిల్లా కార్యాలయ ప్రముఖ జాజం సుబ్రహ్మణ్యం, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వేణమ్మ, నాయకులు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో శాంతిభద్రతలను పరిరక్షించాలి..

నూతన ఎస్ఐని శాలువాతో సన్మానిస్తున్న ఎంపీపీ సోమేశ్వరమ్మ

కస్తూర్భా గాంధీ పాఠశాలలో భోజనం చేస్తున్న ఎంపీపీ

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ సోమేశ్వరమ్మ

చిన్నంబావి,జూలై3,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కృష్ణ ఓబుల్‌రెడ్డిని సోమవారం ఆయన ఛాంబర్‌లో కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వానం పలికిన ఎంపీపీ సోమేశ్వరమ్మ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదన్న. నూతన ఎస్ఐ మాట్లాడుతూ... మండల పరిధిలో గల ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు, యువకులు, మహిళలు, అందరు ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా శాంతిభద్రతల దృష్ట్యా అందరూ సహకరించాలని కోరారు. అలాగే రోడ్డుపై తిరిగే ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించి రోడ్డుపై వాహనాన్ని నడపాలని కోరారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు.

కస్తూర్భా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ సోమేశ్వరమ్మ

కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీపీ సోమేశ్వరమ్మ పాఠశాల విద్యార్థులతో వారి వసతులను అడిగి తెలుసుకుని బియ్యాన్ని పప్పు ధాన్యాలను విద్యార్థులకు అందించే ముడి సరుకులను తనిఖీ చేసి మధ్యాహ్న సమయంలో విద్యార్థులతో పాటు అక్కడే భోజనం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని స్కూల్ ప్రిన్సిపాల్‌కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మతో పాటు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదన్న యాదవ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు పల్లె మద్దిలేటి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మధు నాయుడు, శివారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, డేగ శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజ దినోత్సవం

- ముత్తు కృష్ణ గురుస్వామిని పాదపూజతో సన్మానించి శిష్యుల బృందం

వనపర్తి టౌన్,జూలై3,ప్రభాతవార్త: గురు పౌర్ణమి సందర్భంగా వనపర్తి పట్టణంలో గురుపూజ దినోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక వెంకటేశ్వర దేవాలయం బలిజపల్లిలో షిరిడి సాయి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించి ముత్తు కృష్ణ గురుస్వామి నివాసానికి ఆయన శిష్యులు వెళ్లి పాదపూజ చేసి గురుభక్తిని చాటుకున్నారు.శాలువాలతో పూలమాలలతో ముత్తు కృష్ణ దంపతులను ఘనంగా సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కాగితాల లక్ష్మి నారాయణ, సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, కటకం చంద్రుడు, వెంకన్న , గట్టు ,శశి, ఏబీఎన్ రాము, సుధాకర్, బంగారు అనిల్, భరత్, బాలరాజు, ఈశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎండుతున్న మొక్కలకు ప్రాణంపోసిన వర్షం

దేవరకద్ర,జులై 03 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షం ఎండు తున్న మొక్కలకు ప్రాణంపోసినట్లైంది.గత కొన్ని రోజులుగా వరణుడు మొఖం చాటేశాడు.దీంతో రైతులు ఆందోళనకు గురయ్యారు.ఈ తరుణంలో వర్షం కురవడంతో రైతులు ఊపిరి పీల్చుకొన్నారు. దేవరకద్ర మండలంలోని చాలా గ్రామాలలో రైతులు వివిధ పంటలను సేధ్యం చేస్తున్నారు.

కన్నుల పండువగా శ్రీ తిమ్మప్పస్వామి కళ్యాణం

మల్దకల్,జులై 03 ప్రభాతవార్త: మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మివెంటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం శ్రీలక్ష్మి, పద్మావతి వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ అర్చకులు మధుసూధనాచారి, దీరేంద్రదాస్, రమేష్,రవి, నాగరాజుశర్మ వేదమంత్రాలతో స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రంగా నిర్వహించారు.స్వామివారి కళ్యాణాన్ని భూరెడ్డిపల్లి గ్రామానికిచెందిన సురెదర్‌రెడ్డి, రమ్య గద్వాల పట్టణానికి చెందిన శివకేశవ లక్ష్మి దంపతులు కళ్యాణాన్ని నిర్వహించారు.బురెడ్డిపల్లె సురెందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేయగా దేవాలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు,ఈఓ సత్యచంద్రారెడ్డి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

మా సర్పంచ్ త్వరగా కోలుకోవాలి..

దేవాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టిన యువకులు

జల్లాఘణపురం,జూలై3,ప్రభాతవార్త: శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్థానిక సర్పంచ్ వెంకటరమణ త్వరగా కోలుకోవాలని సోమవారం స్థానిక యువకులు గ్రామ దేవత ఈదమ్మ గుడిలో 101 కొబ్బరి కాయలు కొట్టి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి సర్పంచ్ వెంకటరమణపై అభిమానం చూపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు ఆధికేశవరెడ్డి మాట్లాడుతూ... గత రెండు రోజులుగా హైదరాబాద్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని అమ్మ వారికి 101 కొబ్బరి కాయలు కొట్టామని అనునిత్యం ప్రజల మధ్య ఉంటు ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు ఉంటాడు. త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ యువకులు ఆదిశ్రీను,నవీన్,సాయి, కుమ్మరి విష్ణు, రాజు తదితరుల

లోపించిన పారిశుద్ధ్యం

- తాగునీటి పక్కనే నిల్వ అవుతున్న మురుగునీరు
- వర్షాకాలంలో దోమల వ్యాప్తి చెందే అవకాశం
- ప్రజలు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం
- ఎంసీహెచ్‌లో దర్శనమిస్తున్న అపరిశుభ్రత ప్రాంతాలు

మంచినీటి కుళాయి దగ్గర
మురుగుగా ఏర్పడిన ఆహార పదార్థాలు

వనపర్తి వైద్య విభాగం, జూలై3, ప్రభాత వార్త: జిల్లా కేంద్రం సమీపంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో అక్కడక్కడ పారిశుద్ధ్యం లోపిస్తుంది. గత ఏడాది జనవరి మాసంలో ప్రభుత్వం ప్రజా ఆరోగ్య సంక్షేమం కోసం ఎంసీహెచ్ నూతనంగా ఏర్పాటు చేసింది. నాటి నుండి ఈనాటి వరకు గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ తరుణంలో మంచి నీటి నల్లాల దగ్గర డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందున బయ టికి వచ్చే నీరు అంతా పక్కనే నిల్వ ఉండి మురికి నీరుగా మారి నాచు పట్టి ఉండడంతో రోగులు, వారి బంధువులుతాగునీరు పట్టుకోవడానికి వెనకాడు తున్నారు. అదే విధంగా బాలింతలు వారి బంధువులుతిన్న తరువాత ప్లేట్లు కడిగి బాత్రూంలో పోయడం ద్వారా డ్రైనేజీ పైపు కనెక్షన్ లేకపోవడంతో ఆహార పదార్థాలు మొత్తం ఒకేదగ్గర మురుగుగా మారడం వర్షాకాలం కావడంతో దోమ లార్వా తొందరగా వృద్ధి చెందిదోమల వ్యాప్తి చెందే ప్రమాదం పొంచిఉంది. అధికారులు తక్షణమే స్పందించి మంచినీటి కుళాయి దగ్గర ఆహార పదార్థాలతో అపరిశుభ్రంగా మారిన ప్రదేశాల దగ్గర శుభ్రం చేసి దోమలు ఈగల వ్యాప్తిని అరికట్టాలని ఆసుపత్రికి వస్తున్న పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 03 ప్రభాతవార్త: బిజినపల్లి మండలంలోని ముమ్మాయిపల్లి గ్రామం నుంచి వడ్డెర కాలనీ రకు కొత్తగా బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1కోటి 90లక్షల నిధులు మంజూరు చేయించినందుకు గ్రామస్తులు సోమవారం ఎమ్మెల్యేను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి హయంలోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

రైతులకు రుణమాఫీ వెంటనే చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి

వీపనగండ్ల, జూలై3, ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలో సోమవారం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఎలాంటి రుణమాఫీ చేయలేదని, వెంటనే రుణమాఫీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా ఈ మధ్యనే రైతులకు తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు వారి అకౌంట్లో జమ చేసిందని, పెట్టుబడి కోసం డబ్బులు డ్రా చేసుకుందామని వెళ్లిన రైతులకు బ్యాంకు అధికారులు రైతులకు ఉన్న పాత బకాయిలకు రైతుబంధు నగదును లింకు పెట్టి అకౌంట్ లాక్ వేస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతుబంధు నగదు వెంటనే రైతులకు ఇవ్వా లని ఆయన బ్యాంకు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

మున్సిపాలిటీ అభివృద్ధిలో సిబ్బంది సేవలు కీలకం

- మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు
- సిబ్బందికి యూనిఫాం, ఎక్విప్‌మెంట్లు పంపిణీ

సిబ్బందికి యూనిఫాం. వస్తువులు. పరికరాలు అందజేస్తున్న చైర్మన్ కేసీ నర్సింహులు

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై3, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని, ఇందులో సిబ్బది, ఉద్యోగులు కృషి ఎంతో ఉన్నదని మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 430 మంది వర్కర్లు, సిబ్బంది, అవుట్ సోర్సింగ్ వారికి యూనిఫాంలు, పరికరాలు, పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్‌మెంట్లు, రేడియం ఆప్రాన్స్, రెయిన్ కోట్లు, సబ్బులు, నూనెలు, చెప్పులు, కొబ్బరి నూనె పంపిణీ చేశారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది సేవలు చాలా గొప్పవని కొనియాడారు. అందరి క్షేమాన్నిచ, ఆరోగ్యాన్ని కోరే మంచి మనసు వారిదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ఉద్యోగులు, శానిటీరీ ఇన్‌స్పెక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

పెద్దమందడి, జూలై3, ప్రభాతవార్త: గురు పౌర్ణమిని పురస్కరించుకుని మండల పరిధిలోని జంగమాయపల్లి, బలిజపల్లి జంట గ్రామాల్లోని శిరిడి సాయిబాబా దేవాలయంలో సోమవారం ఆలయ కమిటీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశ్వద్ధామ రెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిది శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షుడు రామన్నగారి వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి బాసెట్టి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, సీనియర్ నాయకులు ఈశ్వర్‌గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్లపల్లి రాయన్న సాగర్ తదితరులు పాల్గొన్నారు.

శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు

ఏదైనా నూతన ఆవిష్కరణ జరిగి ఉంటే

ఇంటింటా ఇన్నోవేటర్‌లో నమోదు చేయించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- ఇంటింటా ఇన్నోవేటర్ కరపత్రాన్ని ఆవిష్కరించిన కలెక్టర్
- ఉత్తమ ఆవిష్కరణలను ఆగస్టు 15న పరేడ్ గ్రౌండ్‌లో స్టాల్‌లో ప్రదర్శన

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

వనపర్తి, జూలై3, ప్రభాతవార్త: గ్రామస్థాయిలో, వ్యవసాయ రంగంలో ఏదైనా ఒక నూతన ఆవిష్కరణ జరిగి ఉంటే వాటిని ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్‌లో ఇంటింటా ఎన్నోవేటర్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తు దైనందిన జీవితంలో మనం ఎదుర్కొనే సమస్యలను నూతన చిట్కాలతో సులువుగా చేయగలిగే ప్రతీది ఆవిష్కరణగా భావించడం జరుగుతుందన్నారు. అలాంటి నూతన ఆవిష్కరణలు వ్యవసాయ రంగంలో, గ్రామస్థాయిలో అనేకం జరుగుతుంటాయని వాటిని తెలుసుకుని ఇంటింటా ఇన్నోవేటర్ అనే కార్యక్రమానికి పంపించేందుకు 9100678543 అనే వాట్సాప్ నంబర్‌కు పంపించాలని సూచించారు. అన్ని ఆవిష్కరణలను హైదరాబాద్‌లోని సాంకేతిక (ఐటి) శాఖకు పంపించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఉత్తమమైన ఆవిష్కరణలను ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవం రోజు పరేడ్ గ్రౌండ్‌లో ఒక స్టాల్ పెట్టి ఆవిష్కరణను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రతి గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసినూతన ఆవిష్కరణలపై చర్చించడం ఆవిష్కరణ ప్రదర్శించడం, ప్రజలకు అవగాహన కల్పించడం జరగాలని సూచించారు. గ్రామస్థాయిలో జరిగే నూతన ఆవిష్కరణలను ఇంటింటా ఇన్నోవేటర్‌లో నమోదు చేయించేందుకు యువత చొరవ తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్‌డీవో నర్సింహులు, జడ్పీ సీఈవో శ్రావణ్ కుమార్, ఐటి శాఖ రమేష్ , ఈడీఎం విజయ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మన్యంకొండలో వైభవంగా కళ్యాణమహోత్సవం

- సాంప్రదాయరీతిలో అమ్మవారి తలంబ్రాల ఘట్టం
- అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి దంపతులు
- భక్తిపారవశ్యంతో పులకించిన భక్తులు

అమ్మవారి మంగళసూత్రాన్ని చూయిస్తున్న ఛైర్మన్ అళహరి మధుసూధన్‌కుమార్

దేవరకద్ర, జులై 03 ప్రభాతవార్త: మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం స్వామి వారి కళ్యాణమహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ప్రతి పౌర్ణమి రోజు స్వామి వారి కళ్యాణ మహోత్సవాని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండులా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న మండపం స్వామి వారిని పల్లకిలో తీసుకవచ్చారు. అనంతరం స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని సాంప్రదాయరీతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితుల వేధమంత్రాల మద్య అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అమ్మవారి ఈ కళ్యాణ ధారణ తిలకించి భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. భక్తుల హరినామశ్చరణతో కళ్యాణమహోత్సవం జరిగే ప్రాంతం మారు మోగింది. అలాగే ఆచారం ప్రకారం స్వామి దంపతుల తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిధ పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

అలంకరణలో దర్శనమిచ్చిన స్వామిదంపతులు: మన్యంకొండలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి దంపతులు దేవస్థానం ఆవరణలో ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామిదంపతులను అలంకరించారు. ఆ కార్యక్రమాన్ని కనులారా తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, తేజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధే బీజేపీ లక్ష్యం

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, జూలై 03 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పర్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించి ప్రకృతవనం, వైకుంఠ దామాలు, ఇంకుడు గుంతలను నిర్మించేందుకు ప్రత్యేక నిధులను కేటాయించి పల్లెల అభివృద్ధి, ప్రజల ఆరోగ్యాన్ని బాగు పర్చేందుకు కృషి చేస్తుందని బీజేపీ సీనియర్ నాయకులు నీరుకంటి రాఘవేందర్‌గౌడ్, మొగిలి దుర్గప్రసాద్‌లు పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలో మేరా బూత్ సబ్‌స్ మజ్బూత్ కార్యక్రమంలో భాగంగా మోడీ హయంలో 9 సంవత్సరాల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ డోర్ స్టిక్కర్లు, కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా మానసిక వ్యాధితో బాధపడుతున్న ఏడేళ్ల చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మానసిక వైద్యానికి సంబంధించిన కేంద్రానికి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ పార్టీ అందిస్తున్న నిధులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లెల్లో చేపట్టేఅభివృద్ధి కార్యక్రమాలు మేమే చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప పల్లెలను అభివృద్ధి పర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంమాటల ప్రభుత్వమని, ఎన్నిక సమయంలో గద్దెనెక్కేందుకు ప్రజలను మోసం చేసేందుకు ఎన్నో కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసగిస్తున్నారు తప్ప ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో బీజేపీ జెండాను ఎగురవేసి ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి గౌడ్, రామాంజనేయులు, శ్రీరాములు, భాస్కరాచారి, నాయకులు ఉన్నారు.

అర్హులైన ప్రతి దళితునికి దళితబంధు ఇవ్వాలి

- దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అమరచింత, జూలై3, ప్రభాతవార్త: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బంధు పథకం వర్తింపజేయాలని దళితహక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా కార్యదర్శి రవీందర్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనలలో భాగంగా అమరచింత తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. దళితబంధు మొదటి విడతలో అట్టహాసంగా ప్రారంభించి అతి కొద్ది మందికి మాత్రమే దళితబంధును ఇచ్చారని ఆరోపించారు. రెండో విడతను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి ఈ పథకం వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. దళితబంధు రెండో విడతలో వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. దళితబంధు రెండోవిడతలో రాజకీయ జోక్యాన్ని ఉండకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే రెండోవిడత దళితబంధు ప్రారంభించి దళితుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి పాటుపడాలని తదితర డిమాండ్లతో తహసీల్దార్ షేక్ చాంద్‌భాషా కు వినతిపత్రం అందించారు. వినతిపత్రం అందించిన వారిలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు సీపీఐ నాయకులు భాస్కర్, శ్యాంసుందర్, సౌలు, దేవరాజ్, రవి, మోష, ఎర్రన్నతో పాటు పలువురు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ ప్రకటించిన చేయూత ఎందరికో భరోసా

సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రయ్య, వరలక్ష్మిపంతునాయక్

వెల్దండ, జూలై 03 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఖమ్మంలో జరిగిన జనగర్జన సభలో ప్రకటించిన డిక్లరేషన్ చేయూత రూ.4వేలను వృద్ధులు, వితంతవులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, బీడీ కార్మికులు, గీత కార్మికులు, డయాలసిస్ పేషంట్లకు అందజేస్తామని చెర్కూర్ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, పోచమ్మగడ్డ తాండసర్పంచ్ వరలక్ష్మిపంతునాయక్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, పార్టీలను గద్దెదించడానికి ప్రజలందరు సిద్ధంగా ఉన్నారన్నారు. సోనియమ్మ ఇచ్చిన తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకుందామని, రానున్న ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిల సహకారంతో వీరి ఆధ్వర్యంలో పార్టీ కోసం పనిచేసి కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలునాయక్, వెంకట్‌నాయక్, వెంకటయ్య, కోటేష్, తరుణ్, కిమ్యనాయక్, గాన్సిరాం, జయరాం, కృష్ణ, నర్సింగ్, రమేష్‌నాయక్, అల్లాజీ, దేవేందర్, వాల్యా, రవి తదితరులు ఉన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులు

ప్రజావాణిలో ఆయా శాఖల అధికారులు

వెల్దండ, జూలై03 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో మండల వాసులు పలు సమస్యలను వినతుల ద్వారా అందించారు. మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామ పంచాయతీకి చెందిన వాటర్ ట్యాంకర్‌ను గత 6 నెలలుగా స్వంత అవసరాలకు వాడుకుంటున్నారని, ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శికి విన్నవించిన పట్టించుకోవడం లేదని గ్రామానికి చెందిన వెంకటయ్య, అంజయ్యలతో పాటు పలువురు నాయకులు అందించారు. అదే విధంగా కుప్పగండ్ల గ్రామంలోని పీర్లమసీద్‌కు వెళ్లే బాటను పలువురు ఆక్రమించుకున్నారని, రాబోవు పీర్ల పండుగను దృష్టిలో ఉంచుకొని బాటను అదే విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వినతి అందించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి పత్యనాయక్, తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

అదృశ్యమైన వ్యక్తి దారుణహత్య

భారతయ్యను హత్య చేసి కాల్చి వేసిన ప్రదేశాన్ని చూయిస్తున్న ఎస్ఐ, సిబ్బంది

కొత్తకోట, జూలై3, ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కావలి భారతయ్య (55) అనే వ్యక్తి జూన్ 26వ తేదీన అదృశ్యమైనట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో 27వ తేదీన తమ్ముడు సవారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది. సోమవారం సీఐ కార్యాలయంలో అదృశ్యమైన వ్యక్తిపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... భారతయ్య గత సోమవారం కొత్తకోటకు వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా అప్పరాలలో ఆటో దిగాడు. అదే గ్రామానికి చెందిన గడ్డం రవీందర్ గౌడ్ తన స్వంత మారుతి జన్ కారులో కిడ్నాప్ చేశారు. కారులోనే మెడకు టవల్ చుట్టు ముఖానికి ఇనుప రాడ్డుతో కారులోనే చంపేశాడు. శవాన్ని కనుమరుగు చేయాలనే ఉద్దేశ్యంతో కొత్తకోట నుండి బెంగళూరు వైపు వెళ్తూ కర్నూల్ దాటిన తరువాత ఉల్లందుకోడ్ సమీపంలో కొల్లంపల్లి తండాకు సుమారు 2 కి.మీ దూరంలో గుట్టల మధ్యలో పెట్రోల్ పోసి తగలబెట్టారు.

చెప్పుతో కొట్టాడనే పగతో హత్య: రామకృష్ణాపురం గ్రామానికి చెందిన రవీందర్‌గౌడ్ భార్యను గత మూడు సంవత్సరాల క్రితం క్రిమిసంహారక మందులు సేవింపజేసి చంపాడు. ఈ విషయంలో గ్రామస్తులతో పాటు భారతయ్య రవీందర్‌గౌడ్‌ను చెప్పుతో కొట్టగా అట్టి విషయంపై పగ పట్టాడు. రవీందర్ గౌడ్ అప్పట్లో భార్యను చంపిన విషయంలో జైలుకు వెళ్లి వచ్చాక భారతయ్యపై పగ పెంచుకుని హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. అందులో భాగంగా జైలులో ఉన్నప్పుడు మహమ్మద్ షఫీతో కలిసి పథకం పన్ని గత సోమవారం భారతయ్య స్వగ్రామానికి వెళ్తుండగా కారులో ఎక్కించుకుని ఈ దారుణానికి ఒడిగట్టాడు.

రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలి

పోడు రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్న ఏఓ నాగార్జునరెడ్డి

లింగాల, జులై 03 ప్రభాతవార్త: పోడుభూములు పట్టాలు కల్గిన రైతులు ఈనెల 5 లోపు రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అప్పాపూర్, రాంపూర్‌పెంట, అగర్లపెంట, మెడిమొలకల, ఎర్రపెంట గ్రామాల చెంచు రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. లింగాల మండలంలోని మొత్తం 253 పోడుభూములు కలిగిన రైతులు ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు 150 మంది రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని, మిగిలిన రైతులు రైతుబంధు కోసం ఈనెల 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అధికారులు

అయిజ, జులై 03 ప్రభాతవార్త: అయిజ పట్టణంలో వెలసిన శ్రీశ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో గల సాయిబాబా దేవాలయంలో భక్తులు సాయిబాబాకు ఘనంగా పూజలు నిర్వహించారు. సోమవారం గురుపౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంతో పాటు గ్రామాల ప్రజలు సాయిబాబాను దర్శించుకుని పూజలు చేశారు. ఇందులో భాగంగానే గద్వాల డీఎస్పీ రంగస్వామి, అయిజ ఎస్సై నరేష్‌కుమార్‌లు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటి తరపున శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షులు రామచంద్రారెడ్డి, విష్ణు, వెంకటేష్, పిజెమల్లి పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెను విజయవంతం చేయండి

ఉట్కూర్, జులై 03 ప్రభాతవార్త: జెఎసి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా దశలవారి పోరాటాలలో భాగంగా సోమవారం తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు ఉట్కూర్ మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షులు హన్మంతు అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలుగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కిరణ్, తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శిలు పాల్గొన్నారు. 2023జులై 6నుండి రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నాగన్న, హనుమంతు, కిష్టప్ప, రాజు, ఖాజీం పాల్గొన్నారు.

మునగాలలో కులవృత్తుల దరఖాస్తుల విచారణ

ఇటిక్యాల, జులై 03 ప్రభాతవార్త: ప్రభుత్వం బిసిలకు కుల వృత్తుల ఆధారంగా వారిని ఆదుకునేందుకు బిసిలలో ఆయా కులవృత్తుల నుండి దరఖాస్తులను ఆహ్వానించింది. అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని మునగాల గ్రామంలో ఎంపిడిఓ రాఘవ స్థానిక పంచాయతీ కార్యదర్శి ప్రతాప్‌తో కలిసి దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారు చేస్తున్న కులవృత్తులను అడిగి తెలుసుకుని విచారించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శులకు కులవృత్తుల ఆధారంగా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలని ఎంపిడిఓ రాఘవ వారికి సూచించారు. అదేవిధంగా మండలంలో బిసి కులవృత్తులు 1246 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపిడిఓ రాఘవులు తెలిపారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

- ఖమ్మంలో జరిగిన జనగర్జన సభ విజయవంతం పట్ల పార్టీ శ్రేణుల్లో సంతోషం
- రాహుల్ గాంధీ ప్రకటించిన చేయూత ఆసరా ఎందరికో భరోసా
- కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి, జూలై 03 ప్రభాతవార్త: త్వరలో జరిగే ఎన్నికల్లో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్ఎస్‌కు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏదీ కూడా అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రకు మంచి ఆధరణ లభించిందని పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన జనగర్జన సభ పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడంతో పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగిందని, ఇదే ఉత్సాహంతో మరింత ముందుకు కదిలి వచ్చి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి సోనిమ్మకు బహుమతిగా అందిద్దామని ఆయన పిలుపునిచ్చారు. జనగర్జన సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించిన చేయూత రూ.4వేల డిక్లరేషన్‌ను వృద్ధులు, వితంతవులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, బీడీ కార్మికులు, గీత కార్మికులు, డయాలసిస్ పేషంట్లకు అందజేస్తామని హామీ ఇచ్చారన్నారు. అందరం కలిసికట్టుగా సమిష్టిగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ప్రతి హామీని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి చేరే విధంగా పనిచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని ఆయనధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు నిజాముద్దిన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌గౌడ్, ఆమనగల్లు బ్లాక్ కార్యదర్శి, రాంనుంతల మాజీ సర్పంచ్ శ్రీరాములు, మండలఅధ్యక్షులు బాలరాజు, నాయకులుజంగయ్యగౌడ్, యాదయ్య, మాలిక్, సంతోష్, వసురాంనాయక్, శ్రీహరి, రవి, ఆంజనేయులు, శివకృష్ణ, రమేష్‌గౌడ్; ఎముక మహేష్, రాజునాయక్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

బీపీ చెకప్ కోసం గర్భిణీలకు తప్పని తిప్పలు

- గంటల కొద్ది క్యూ లైన్‌లో పడిగాపులు
- ఎంసీహెచ్‌కు గణనీయంగా పెరిగిన గర్భిణీల తాకిడి

బీపీ చెకప్ కోసం క్యూలైన్‌లో నిల్చున్న గర్భిణీలు

వనపర్తి వైద్య విభాగం, జూలై3, ప్రభాతవార్త: జిల్లా కేంద్రం సమీపంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో బీపీ చెకప్ కోసం వచ్చిన గర్భిణీలకు తిప్పలు తప్పడం లేదు. ప్రతి గర్భిణీ (ఏఎన్‌సీ) యాంటీ నెంటల్ చెకప్ చేయించుకోవడం కోసం క్రమం తప్పకుండా మాతా శిశు సంరక్షణ కేంద్రానికి వస్తుంటారు. ఈ తరుణంలో గర్భిణీ గర్భం దాల్చినప్పటి నుండి కాన్పు జరిగేవరకూ వైద్యులపర్యవేక్షణలో వైద్య పరీక్షలు చేయించుకుంటారు. ఇలా వచ్చే గర్భిణీల సంఖ్య సోమవారం కావడంతో ఇంకాస్త ఎక్కువగా ఉంటుంది. ఏఎన్‌సీ చెకప్ కోసం వచ్చే గర్భిణీలు మొదటగా ఓపీ నమోదు చేసుకుని డాక్టర్లను సంప్రదించాల్సిన సమయంలో బిపి చెకప్ చేసుకోవడంకోసం అందరినీ ఒకే వరుసలో నిలబెట్టడంతో గర్భిణీలు నానా అవస్థలు పడుతున్నారు. గర్భం దాల్చిన మొదటి నెల నుండి 9 నెలలు పూర్తిగా నిండిన గర్భిణీలు సైతంగంటలు తరబడి ఒకే క్యూ లైన్‌లో నిలబ డలేక నీరసించి పోతున్నారు. వైద్య అధికారులు కలగుజేసుకుని గర్భిణీలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారికి సరైన సదుపాయాలు కల్పించాలని కోరుకుంటున్నారు.

బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- కారెక్కిన 100 మందికి పైగా కాంగ్రెస్, బిజెపి నాయకులు
- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- తొమ్మిదేళ్ల పాలన చూసే పార్టీలో చేరామంటున్న నాయకులు

పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై3 ప్రభాతవార్త: జడ్చర్ల నియోజకవర్గం ఊరుకొండ మండలంలోని ఊరుకొండపేట గ్రామ కాంగ్రెస్ బిజెపి నాయకులు 100 మందికి పైగా టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే, నాయకులు, కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 70ఏళ్లలో కాంగ్రెస్, బిజెపిలు చేయని పనులు, అమలు చేయని పథకాలను సీఎం కెసిఆర్ హయాంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలోనే అమలు చేసి, నేడు అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచిందని, అందుకే అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసే బిజెపి, కాంగ్రెస్ పార్టీలను వీడి టిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ హయాంలోనే అన్ని వర్గాలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ప్రతిపక్షాలకు తెలంగాణలో కాలం చెల్లిందన్నారు. పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో వచ్చి ఎన్నోహామీలు ఇస్తారని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో అందరు కలిసి చర్చ జరపాలని ఏ ప్రభుత్వం తనకు మేలు చేసింది ఆలోచించాలన్నారు. సీఎం కెసిఆర్ ప్రతి ఇంటికి ప్రతి పల్లెకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చేరాయన్నారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చిన మేఘారెడ్డి

పెద్దమందడి, జూలై3, ప్రభాతవార్త: మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాగ్యపు తారకేశ్వరి అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయాన్ని గ్రామ యువకులు నియోజకవర్గ నాయకులు, ఎంపీపీ మేఘారెడ్డి కి తెలపడంతో తక్షణమే స్పందించి దహన సంస్కారాల నిమిత్తం రూ.10వేలు టీఎంఆర్ యువ నాయకుల ద్వారా పంపించడంతో వారు మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఆపద కాలంలో ఆర్థిక సహాయం చేసిన మేఘారెడ్డికి మృతురాలి కుటుంబసభ్యులు, గ్రామస్తులుకృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో సత్యారెడ్డి పెద్దమందడి మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు టీఎంఆర్ యువసేన నాయకులు నందిపేట తిరుపతయ్య యాదవ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మూసాపేట, జులై 03 ప్రభాతవార్త: మూసాపేట మండల కేంద్రంలోని సంకల్ప సిద్ధి హరిహర అయ్యప్ప క్షేత్రం సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప ఎర్త్ మూవర్స్ వారు భీంరెడ్డి వెంకటష్ ఇప్పలపల్లి వాసులు చేపట్టారు. కాగా గురుపౌర్ణమి సందర్భంగా సంకల్పసిద్ధి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ముఖ్య అతిథిగా టిటిడి ఇన్స్పెక్టివ్ అధికారి డా. రామనాథం పాల్గొని మొక్కలు నాటారు. ఇదిలా ఉండగా అయ్యప్ప ఆలయ సమీపంలో భజన మండలి షెడ్డు నిర్మాణం కోసం టిటిడి ఆధ్వర్యంలో శ్రీవాణి ట్రస్టు ద్వారా దాదాపు 20 లక్షలు మంజూరు చేయించేందుకు తన వంతుగా కృషి చేస్తానని టిటిడి అధికారి రామనాథంకు సంకల్ప సిద్ధి సేవా సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు తిరుపతయ్యగౌడ్, ఆంజనేయ స్వామి ఆలయ కమిటి అధ్యక్షుడు రామచంద్రయ్య, గౌరవ అధ్యక్షులు భాస్కర్‌గౌడ్, విశ్వేశ్, ప్రధాన కార్యదర్శి జంగం మధు, ఉపాధ్యక్షులు కొంగరి శ్రీనివాసులు, సభ్యులు దిగుతిరుపతి, నాగేష్‌నాథ్, ముక్త నాగేష్, ముక్తా అరవింద్, సందుల ఆంజనేయులు, సిజి మధు, భక్తులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడమే ప్రధాన కర్తవ్యంగా భావించాలి

- ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచడానికి వీలు లేదు : వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, జూలై3, ప్రభాతవార్త: ప్రజా సమస్యలు పరిష్కరించడం అధికారుల ప్రధాన కర్తవ్యంగా భావించాలని, ప్రజావాణి ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో ఫిర్యాదులు స్వీకరించే ముందు అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల సమస్యలు వారి ఫిర్యాదులు పరిష్కరించడం ప్రతి ఉద్యోగి తన ప్రధాన కర్తవ్యంగా భావించాలని సూచించారు. ఇప్పటి వరకు ఉన్న పెండింగ్ ఫిర్యాదుల జాబితాను శాఖల వారీగా చదివి వినిపించారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే తనతో సంప్రదించాలని, అంతే తప్పా పెండింగ్ పెట్టడానికి వీలు లేదని ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం రెడ్‌క్రాస్ లో అత్యధికంగా చందాదారులను చేర్పించి ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు రెడ్‌క్రాస్ అధికారి ఖాజా కుతుబుద్దీన్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.రవిశంకర్ ను సన్మానించారు. అదే విధంగా ఈ వారం ఉత్తమ సేవలకు గాను అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జడ్పీ సీఈవో శ్రావణ్ కుమార్, సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ రాజేష్‌ను కలెక్టర్ శాలువాతో సన్మానం చేశారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్‌డీవో పీడీ నర్సింహులు, జడ్పీ సీఈవో శ్రావణ్ కుమార్, జిల్లా అధికారులు అందరూ ప్రజావాణిలో పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉంది

- ఉన్నత చదువులు చదివి దేశం గర్వపడేలా చేయాలి : వనపర్తి జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

వనపర్తి టౌన్, జూలై3, ప్రభాతవార్త: దేశ భవిష్యత్తు అంతా విద్యార్థులపైనే ఆధారపడి ఉందని, మీరుఉన్నత చదువులు చదివి దేశంగర్వపడేలా చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి అన్నారు. వనపర్తి పట్టణ కేంద్రంలోని హరిజనవాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ఆత్మీయ అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎట్టి పరిస్థితుల్లో చదువులను మధ్యలో ఆపరాదని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులందరూ తమ చదువును మధ్యలో ఆపకూడదని, ఒక చదువే కాకుండా విద్యార్థులు ఏదో ఒకఆటలో పాల్గొనాలని, యోగా లాంటి మెడిటేషన్ చేయాలని అన్నారు. మీరు ఉన్నత చదువులు చదివి దేశం గర్వపడేలా చేయాలనిఒక కలెక్టర్, ఒక పోలీస్ ఆఫీసర్‌లుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాలలో ఉన్న నీటి కొరతను తీరుస్తానని, పాఠశాలకు ఇంకేమైనా కంప్యూటర్స్, ఫర్నీచర్ అవసరం ఉంటే జడ్పీ నిధుల నుండి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి

ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి

వనపర్తి క్రైమ్, జూలై3, ప్రభాతవార్త: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల నుండి వచ్చిన అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్‌ల అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆమె ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగాన్యాయం జరుగుతుందని భరోసా కలినపంచారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తు, శాంతి భద్రతల పరిస్థితులకు భంగం కలిగించే వారి పట్ల, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 15 ఫిర్యాదులు అందాయని, అందులో భార్యభర్తలకు సంబంధించినవి 10, పరస్పర గొడవలకు సంబంధించిన 02, భూ సమస్యలకు సంబంధించినవి 03 ఫిర్యాదులు అందాయని తెలిపారు.

ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిద్దాం

రైతు అవగాహన సదస్సులో వక్తల పిలుపు

చిన్నచింతకుంట, జులై 03 ప్రభాతవార్త: రసాయనిక ఎరువులతో భూమి విషతుల్యంగా మారుతోందని బహుళజాతి కంపెనీల కుట్రలతో భారతీయ వ్యవసాయ రంగం తీరని సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని గ్రామ భారత పాలమూరు శాఖ ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రకృతి సేద్యంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి గ్రామ భారతి పాలమూరు శాఖ అధ్యక్షుడు అమరవాది రాజా నర్సింహా మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు తాము అండగా నిలుస్తామని అన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగదారుల చెంతకు చేర్చేందుకు త్వరలోనే జిల్లా కేంద్రంలో విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. గ్రామ భారతి జిల్లా కోశాధికారి వల్లభదాసు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రసాయనిక ఎరువులతో విషతుల్యమైన నేలతల్లిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఒకేసారి మార్పు సాధ్యం కాదని ముందుగా రైతులకు అవగాహన కల్పించడం కోసమే గ్రామ భారతి కృషి చేస్తుందన్నారు. మహిళా రైతు ఉమాదేవి మాట్లాడుతూ ప్రకృతి సేద్యంతో కొన్ని ఇబ్బందులుంటాయని వాటిని అధిగమించి ప్రణాళిక ప్రకారం మార్కెటింగ్ చేసుకోగలిగితే లాభాలను ఆర్జించవచ్చన్నారు. పల్లమర్రికి చెందిన రైతు రఘువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి సేద్యం ద్వారా ఆరోగ్య భారతాన్ని ఆవిష్కరించవచ్చన్నారు. భావి తరాలకు సాంప్రదాయ ప్రకృతి ఆహారాన్ని బహుమతిగా అందించాలని పిలుపునిచ్చారు. లక్ష్మిపల్లికి చెందిన రైతు అచ్యుతారెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ వారితో పాటు కార్పోరేట్ శక్తుల కుట్రలకు దేశీయ విత్తనాలు కనుమరుగైపోయాయని వాటిని తిరిగి సేకరించి ప్రకృతి సేద్యం ద్వారా అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సేంద్రీయ ఆహార ఉత్పత్తులతో చేసిన భోజనాన్ని ఏర్పాటు చేశారు.

అర్హులందరికి అక్రిడిటేషన్లు ఇవ్వాలి

- ప్రతి జర్నలిస్టుకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి
- టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు

మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 03 ప్రభాతవార్త: జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టు కె. చెన్న య్యపై దాడి జరిగిన విషయంపై ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ రవినాయక్‌కు మహబూబ్‌నగర్ టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం. గోపాల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండీటి నరసింహులు మాట్లాడుతూ జిల్లా నేటికి జర్నలిస్టులు అనేక మంది కిరాయి ఇంట్లో ఉంటూ అద్దె చెల్లించలేని స్థితిలో ఉన్నారని, ఇంకా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జూన్ నెలలో జర్నలిస్టులకు ఇండ్ల పట్టాల పంపిణీ చేశారు. కాని ఇంకా అనేక మందికి జర్నలిస్టులకు పట్టాలు రాలేదని వారు తెలిపారు. రెండో విడతలో పది రోజులలో ఇండ్ల పట్టాలు ఇచ్చే విధంగా అందరికి న్యాయం చేస్తామని మంత్రి వాగ్దానం చేశారని కాని ఇప్పటికి నెరవేరలేదని అన్నారు. మిడ్జిల్ మండలం వాడ్యాల గ్రామంలో జర్నలిస్టు కె. చెన్నయ్యపై దాడి జరిగిన సంఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు ఎక్కడ జరగకుండా జిల్లా స్థాయి అధికారులు ఎక్కడికక్కడ తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు సుకుమార్, ఎలక్ట్రానిక్ జిల్లా అధ్యక్షులు రవికాంత్, జిల్లా ప్రచార కార్యదర్శి రాంమోహన్, ఖాజా మైనొద్దిన్, ఆనంద్, మహబూబ్‌నగర్ డివిజన్ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, నాయకులు భాస్కర్, వెంకటేష్, కె. చెన్నయ్య, శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలి

- రైతులు రశీదు తప్పనిసరి తీసుకోవాలి : మహబూబ్‌నగర్ డీఏవో వెంకటేశ్

దుకాణంలో రిజిస్టర్లను తనిఖీ చేస్తున్న డీఏవో వెంకటేశ్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై3, ప్రభాతవార్త: దుకాణాదారులు, విత్తన డీలర్లు ఎంఆర్‌పీ ధరలకు మించి ఒక్క రూపాయి ఎక్కువకు విత్తనాలు, ఎరువులు అమ్మినా చర్యలు తప్పవని మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయశాఖ అధికి వెంకటేశ్ హెచ్చరించారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎరువు, విత్తన దుకాణాలకు సోమవారం తనిఖీ చేశారు. ఇన్‌వాయిస్, లైసెన్సులు, బిల్ బుక్కులు, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. రైతులు విధిగా రశీదు తీసుకోవాలని, ఎవరైనా డీలర్లు ఎక్కువ ధరలకు విక్రయిస్తే మండల వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. అదే విధంగా అన్ని మండలాలకు సంబంధించిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ కంపెనీకి సంబంధించిన విత్తనాలు అయినా అన్ని ఒకటే అని, కంపెనీల పేర్లు మాత్రమే వేరుంటాయని, కావునా రైతులు సమయం వృథా చేయకుండా పనులు మొదలుపెట్టుకోవాలన్నారు. డీఏవో వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి శ్యామ్‌యాదవ్, సిబ్బంది ఉన్నారు.

మాజీ కాంగ్రెస్ సర్పంచ్ మృతి చెందడం బాధాకరం

- మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

నిరంజన్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

లింగాల, జులై 03 ప్రభాతవార్త: లింగాల కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ పల్లె నిరంజన్ మృతి చెందడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత లింగాల మేజర్ గ్రామ పంచాయతీ తొలి సర్పంచ్‌గా పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వర్‌రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డా. శ్రీనివాస్ రాథోడ్, మాజీ కొండల రావు, జ్ఞానేశ్వర్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలుఇందిరమ్మ, టౌన్ ప్రెసిడెంట్ పూజారి వెంకటయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఎస్టీ సెల్ వెంకటేష్, తిరుపతయ్య, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే

ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట, జులై 03 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చి 3 లక్షల రూపాయల విలువ గల ఎల్ఓసిని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు. హైదరాబాద్ పంజాగుట్టలోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆసుపత్రిలో మూసాపేట మండలం జానంపేట గ్రామానికి చెందిన నర్సింహులు తండ్రి సవరయ్యకు చికిత్స నిమిత్తం 3 లక్షల విలువ గల ఎల్ఓసి కాపీని బాధిత కటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపిటిసి నక్క ఆంజనేయులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాధారణ బీమా పథకం బాండ్ల పంపిణీ

చిన్నచింతకుంట, జులై 03 ప్రభాతవార్త: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు టిఎస్ జిఎల్ఐ బాండ్లను అందజేయడం జరిగిందని రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఉపాధ్యాయులకు టిఎస్ జిఎల్ఐపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులచే సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు సునిల్‌కుమార్, మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, రవి, దేవేందర్‌రెడ్డి, లక్ష్మికాంత్ పాల్గొన్నారు.

బీమా బాండ్లు అందజేస్తున్న దృశ్యం